


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 01-06-2025 | సంపుటి - 24 | సంచిక - 29 | రూ : 4 | పేజీలు: 8


## ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులతో పాటు
## వారూ భారీ మూల్యం చెల్లించుకున్నారు

- పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'
- భారత నారీశక్తిని సవాల్ చేసి ఉగ్రవాదులు వినాశనం కొనితెచ్చుకున్నారన్న ప్రధాని
- ఉగ్రవాదులను పోషించేవారికీ భారీ మూల్యం తప్పదని ప్రధాని హెచ్చరిక
- రాణి అహల్యాబాయి 300వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం



పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత నారీశక్తి కీలక పాత్ర పోషించిందని, ఈ చర్య ద్వారా ఉగ్రవాదులు తమ వినాశనాన్ని తామే కొని తెచ్చుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఆపరేషన్‌లో పలువురు మహిళా అధికారులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీని గల్లంతు చేశారని ఆయన

తరువాయి 2లో

### పాక్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ షీల్డ్'..
## నేడు కీలక పౌర రక్షణ మాక్ డ్రిల్స్

- పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేడు 'ఆపరేషన్ షీల్డ్'
- సాయంత్రం 5 గంటలకు పౌర రక్షణ మాక్ డ్రిల్స్ ప్రారంభం
- జాతీయ భద్రతా సన్నద్ధతను పెంచడమే ప్రధాన లక్ష్యం
- పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూకశ్మీర్, హర్యానా, చండీగఢ్‌లో కసరత్తు
- వైమానిక దాడులు, బ్లాక్‌అవుట్‌ల నమూనా ప్రదర్శన
- మే 7న జరిగిన డ్రిల్‌లోని లోపాలను సరిదిద్దడమే ఉద్దేశం

2లో








## విద్యాశాఖలో ప్రక్షాళన

- : లోకేశ్ కీలక ప్రకటనలు, సంస్కరణల వెల్లడి
- విద్యావ్యవస్థపై జగన్ తీరును తప్పుబట్టిన మంత్రి లోకేశ్
- గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటుకు మారినట్లు వెల్లడి
- టీచర్ల బదిలీల్లో గత మంత్రి అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- సీబీఎస్ఈ, ఐబీ, టోఫెల్ అమలుపై జగన్‌వి అసత్య ప్రచారాలు అని మండిపాటు

గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ విఫలమయ్యారని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం ఆయన

తరువాయి 2లో

### మిస్ వరల్డ్ 2025 కిరీటం..
## థాయ్‌లాండ్ సుందరి సొంతం..

- మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత
- ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించిన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా
- ఇది 72వ ప్రపంచ సుందరి పోటీ
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్, సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్





ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోన య్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు. గత సంవత్సరం (2024) మిస్ వరల్డ్‌గా నిలిచిన క్రిస్టినా పిజ్కోవా, 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత

తరువాయి 2లో

## 11 నెలల పాలనలో సంక్షేమ జోరు : సీఎం కీలక ప్రకటనలు

- 11 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీ అని వెల్లడి
- భవిష్యత్తులో పింఛన్లు మరింత పెంచే అవకాశం ఉందని సూచన
- గత ప్రభుత్వం స్కీముల పేరుతో స్కాములు చేసిందని ఆరోపణ
- జూన్ 1 నుంచి దుకాణాల ద్వారా రేషన్, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు



అధికారంలోకి వచ్చిన 11 నెలల వ్యవధిలోనే రాష్ట్ర ప్రజలకు అపూర్వమైన రీతిలో సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏటా రూ.34 వేల కోట్లను పింఛన్ల కోసం కేటాయిస్తున్నామని, భగవంతుడి ఆశీస్సులు ఉంటే భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింత పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. అవినీతికి తావులేని సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గ్రామంలో జరిగిన "పేదల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న రత్నమ్మ, మరియమ్మ అనే ఇద్దరు మహిళలకు

తరువాయి 2లో

# విద్యాశాఖలో ప్రక్షాళన

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ, జగన్ రెడ్డి ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. చిన్నప్పుడే పదో తరగతి పరీక్షా పత్రాలు ఎత్తుకెళ్లిన వ్యక్తి నుంచి హుందాతనం ఆశించడం తమ తప్పేనని ఎద్దేవా చేశారు. యూనిఫాం నుంచి చిక్కీల వరకు అన్నింటికీ పార్టీ రంగులు, ఆయన పేరు తగిలించుకుని ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం జగన్‌కే చెల్లిందని లోకేశ్ దుయ్యబట్టారు. గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల వల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని లోకేశ్ ఆరోపించారు. "ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని రద్దు చేసిన మీరు విద్యావ్యవస్థ గురించి మాట్లాడటమా? అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టి, ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు" అని లోకేశ్ ఆరోపించారు. జీవో 117 వంటి నిర్ణయాల వల్ల ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని తెలిపారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే వెయ్యి పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టారని, తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన పరీక్షల్లో 90 శాతం మంది విద్యార్థులు విఫలమయ్యారని గుర్తుచేశారు. పదో తరగతి ఫెయిల్ అయితే, ముఖ్యంగా ఆడపిల్లల చదువు ఆగిపోయి, వివాహాలు చేసే ప్రమాదం ఉందని, అందుకే సీబీఎస్ఈ విధానాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని వాయిదా వేశామని వివరించారు. జగన్ రెడ్డి ఐబీ విధానం తెచ్చానని కలలు కంటున్నారని, దాని అమలు నివేదిక కోసం రూ.5 కోట్లు ఖర్చు చేశారే తప్ప అమలు చేయలేదని లోకేశ్ విమర్శించారు. టోఫెల్ చెప్పే ఉపాధ్యాయులు లేకుండానే అమలు చేశానని గొప్పలు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. రూ.4500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, గుడ్ల నుంచి చిక్కీల వరకు రూ.1000 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వంపై మోపి వెళ్లారని ఆరోపించారు. జగన్ హయాంలో ఉపాధ్యాయుల బదిలీల కోసం నాటి మంత్రి డబ్బులు వసూలు చేయడం బహిరంగ రహస్యమని, ఉన్నత విశ్వవిద్యాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చి వికృత క్రీడ ఆడారని దుయ్యబట్టారు. గ్రూప్ 1 వంటి కీలకమైన ప్రశ్నపత్రాలను హైలాండ్ లాంటి ప్రైవేటు రిసార్టులో వాచ్‌మెన్లతో దిద్దించింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగ ప్రక్షాళనకు కట్టుబడి ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. "మీరు భ్రష్టు పట్టించిన వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ చేపడుతున్నాం. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్య ప్రణాళిక మారుస్తున్నాం. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు లక్ష్యంగా పని చేస్తున్నాం. పుస్తకాల బరువు తగ్గించాం, విలువలతో కూడిన విద్య అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం" అని తెలిపారు. విద్యార్థులకు అందించే కిట్ల నుంచి అనేక పథకాలకు మహనీయుల పేర్లు పెట్టామని, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని చెప్పారు. విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుపరిచేందుకు ఉత్తమ వ్యక్తులను వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నామని వివరించారు. పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంపై వస్తున్న ఆరోపణలను లోకేశ్ ఖండించారు. ఈ ఏడాది 45,96,527 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయగా, రీకౌంటింగ్/రీవెరిఫికేషన్ తర్వాత 11,175 జవాబు పత్రాల్లో మాత్రమే మార్కుల్లో వ్యత్యాసం వచ్చిందని, ఇది కేవలం 0.25 శాతం మానవ తప్పిదమని, 99.75 శాతం కచ్చితత్వంతో మూల్యాంకనం జరిగిందని వివరించారు. ఈ ఏడాది 34,709 మంది విద్యార్థులు 66,363 స్క్రిప్టుల రీకౌంటింగ్/రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోగా, 10,159 మంది విద్యార్థులకు చెందిన 11,175 స్క్రిప్టులలో (16.8 శాతం) వ్యత్యాసాలు గుర్తించి సరిచేశామని, బాధ్యులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# 11 నెలల పాలనలో సంక్షేమ జోరు : సీఎం కీలక ప్రకటనలు

ఆయన స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు**

తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రేపు ఒకటో తేదీ ఆదివారం అయినందున, లబ్ధిదారుల సౌకర్యార్థం ఒక రోజు ముందుగానే, అంటే శనివారమే పింఛన్ల పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీ అస్తవ్యస్తంగా ఉండేదని, కేవలం రూ.200 ఉన్న పింఛనును తమ ప్రభుత్వమే రూ.2 వేలకు పెంచిందని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం, రూ.3,000 పింఛనును రూ.4,000కు పెంచిన ఘనత తమదేనని అన్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున పింఛను అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లే, పింఛన్లను కూడా పంపిణీ చేస్తున్నామని, భగవంతుని దయ ఉంటే భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింత పెంచుతామని పునరుద్ఘాటించారు. భర్త మరణించిన మహిళలకు అండగా నిలిచేందుకు వితంతు పింఛను పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వెంటనే పింఛను అందేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక 71,380 మందికి రూ.4 వేల చొప్పున పింఛను అందించామని వివరించారు. రెండు నెలల పింఛను కలిపి తీసుకుంటున్న 1,22,975 మంది, మూడు నెలల పింఛను కలిపి తీసుకుంటున్న 9,176 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.111.41 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు. మనకంటే ఆర్థికంగా బలమైన, అధిక ఆదాయం కలిగిన రాష్ట్రాలు ఉన్నప్పటికీ, వారికంటే మనమే ఎక్కువ పింఛను అందిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఉదాహరణకు, దేశంలోనే అత్యధిక ఆదాయం కలిగిన మహారాష్ట్రలో రూ.1000, తెలంగాణలో రూ.2,500 మాత్రమే పింఛను ఇస్తున్నారని పోల్చి చెప్పారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకులా అండగా ఉంటానన్న తన మాటను నిలబెట్టుకున్నానని, ఏడాదికి 100 రోజులు కష్టపడితే వచ్చే రూ.30 వేల ఆదాయం కంటే, తామిచ్చే రూ.48 వేల పింఛనే ఎక్కువని ఆయన అన్నారు.

*** రేషన్ పంపిణీ, ఉద్యోగాల భర్తీపై కీలక ప్రకటనలు**

జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందిస్తామని, రేషన్ వద్దనుకునే వారికి నగదు బదిలీ (డీబీటీ) పద్ధతిలో డబ్బులు అందజేస్తామని తెలిపారు. గతంలో డోర్ డెలివరీ పేరుతో అవకతవకలు జరిగాయని, రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించి మాఫియాను నడిపారని ఆరోపించారు. విద్యా వ్యవస్థ బలోపేతంలో భాగంగా, ఈ ఏడాది జూన్ నెలలో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, నియామక పత్రాలు అందజేస్తామని సీఎం హామీ ఇచ్చారు. "తల్లికి వందనం" పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ తల్లుల ఖాతాల్లోకి తలసరి రూ.15 వేలు జమ చేస్తామన్నారు. "అన్నదాత" పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తామని, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశామని గుర్తుచేశారు. మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించే అన్నా క్యాంటీన్లను త్వరలో ప్రతి నియోజకవర్గానికి విస్తరిస్తామన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఇప్పటికే రద్దు చేశామని, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్‌మెంట్‌కు ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు. పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేశామని వివరించారు. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించామని, వేద విద్య అభ్యసించే నిరుద్యోగ యువతకు "యువగళం" కింద నెలకు రూ.3 వేలు అందిస్తున్నామని తెలిపారు. "దీపం" పథకం కింద అర్హులైన మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని, ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ సిలిండర్ల డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు.

*** గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, అభివృద్ధిపై దృష్టి**

గత పాలకులు స్కీముల పేరుతో స్కాములకు పాల్పడ్డారని, రాజకీయ ముసుగులో నేరాలు ఘోరాలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడతానని హెచ్చరించారు.

**పాస్టర్ మరణంపై దుష్ప్రచారం చేశారు**

ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు దుష్ప్రచారం చేశారని, బాబాయ్‌ని చంపి గుండెపోటుగా చిత్రీకరించి డ్రామాలాడారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా అరాచకాలు జరిగాయని, ఇప్పుడు తామేదో విఫలమైనట్లు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో మతకల్లోలాలు జరిగితే, టీడీపీ అధికారంలోకి వచ్చాక మతసామరస్యాన్ని కాపాడిందని, రాయలసీమలో ఎన్నికలొస్తే బాంబులు అడిగే పరిస్థితి నుంచి ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశామని గుర్తుచేశారు. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా వంటి మహనీయుల విగ్రహాలను కూడా వదలకుండా విగ్రహ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదని, రాష్ట్రమంతటా రోడ్లపై గుంతలు పెట్టి పోయారని విమర్శించారు. ఆ గుంతలు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయిందని, 20 వేల కిలోమీటర్ల రోడ్లకు మరమ్మతులు చేశామని తెలిపారు. చెత్తపైనా పన్ను వేశారు కానీ చెత్త మాత్రం తీయలేదని, తాము రాగానే చెత్త పన్ను రద్దు చేశామని, ఈ ఏడాది అక్టోబర్ నాటికి 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగిస్తామని చెప్పారు.

*** కోనసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు**

కోనసీమ ఒకప్పుడు అందాలసీమగా విలసిల్లిందని, కానీ ప్రస్తుతం ఇక్కడ తలసరి ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుందని పేర్కొన్నారు. ఆక్వా సాగు, కొబ్బరి తోటల ద్వారా కొంతవరకే ఆదాయం వస్తోందని, పాడి పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొబ్బరి తోటల్లో అంతర పంటగా కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెల చొప్పున అందించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన మిత్రుడు, దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగిని గుర్తు చేసుకున్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి న్యాయవాద వృత్తి చేపట్టిన దళిత నేతను పార్లమెంట్ స్పీకర్‌ను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ అని పునరుద్ఘాటించారు. 1996లో గోదావరికి భారీ వరదలు వచ్చినప్పుడు తాను రాజమండ్రికి సచివాలయాన్ని తరలించి 15 రోజుల పాటు అక్కడి నుంచే సహాయక చర్యలను పర్యవేక్షించిన విషయాన్ని గుర్తు చేశారు.

# మిస్ వరల్డ్ 2025 కిరీటం..
# థాయ్‌లాండ్ సుందరి సొంతం..

(మొదటిపేజీ తరువాయి)




చువాంగ్‌కు సంప్రదాయబద్ధంగా కిరీటాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీలో పోలెండ్ దేశానికి చెందిన యువతులు రెండు ప్రధాన స్థానాల్లో నిలవడం గమనార్హం. ఫస్ట్ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్ నిలవగా, సెకండ్ రన్నర్ అప్‌గా మిస్ పోలాండ్ నిలిచారు. మూడో రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన ఓపల్ సుచాతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు. సుచాత థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు. కాగా, ప్రపంచ సుందరి 2025 కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు మొత్తం 108 దేశాల సుందరీమణులు ఈ పోటీలో పాల్గొన్నారు. అందులో కేవలం 16 మంది మాత్రమే క్వార్టర్స్‌కు ఎంపికయ్యారు. చివరి రౌండ్‌లో అమెరికాకరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియాఓషియానా ఖండాల నుంచి విజేతను ఎంపిక చేశారు. ఫైనల్‌కు చేరిన నలుగురిలో తుది ప్రశ్న ద్వారా న్యాయ నిర్ణేతలు మిస్ వరల్డ్ విజేతను ప్రకటించారు.

# ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులతో పాటు
# వారూ భారీ మూల్యం చెల్లించుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశంసించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా శనివారం భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులే కాకుండా, వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారతీయ మహిళల శక్తిసామర్థ్యాలను ప్రపంచమంతా చూసిందని ఆయన గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, భారత సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ దాడులు జరిపినప్పుడు, అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని బీఎస్ఎఫ్ మహిళా బృందం అఖ్నూర్‌లోని ఫార్వర్డ్ పోస్టుల వద్ద మూడు రోజుల పాటు వీరోచితంగా పోరాడిందని ప్రధాని కొనియాడారు. "మన సంప్రదాయంలో 'సిందూర్' 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గామ్‌లో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే చూడలేదు, మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు.

# పాక్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ షీల్డ్'..
# నేడు కీలక పౌర రక్షణ మాక్ డ్రిల్స్

దేశ భద్రతా సన్నద్ధతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. పాకిస్థాన్‌తో సరిహద్దులను పంచుకుంటున్న పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరిట పౌర రక్షణ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఈ విన్యాసాలు సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూకశ్మీర్, హర్యానా మరియు చండీగఢ్‌లలోని సరిహద్దుకు సమీప ప్రాంతాలు, పరాయి దేశాల నుంచి ముప్పు ఎక్కువగా ఉండే ప్రదేశాలపై దృష్టి సారించి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఈ డ్రిల్స్‌ను మే 29న నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, పరిపాలనాపరమైన కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇలాంటి మాక్ డ్రిల్‌లో గుర్తించిన కొన్ని కీలక లోపాలను సరిదిద్దడం, సంసిద్ధతను పెంచడం ఈ తాజా విన్యాసాల ముఖ్య ఉద్దేశమని మే 29న విడుదల చేసిన ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేసింది. 'ఆపరేషన్ షీల్డ్' ద్వారా శత్రువుల దాడులు జరిగినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులను పరీక్షిస్తారు. ఇందులో భాగంగా వైమానిక దాడి సైరన్‌లు మోగించడం, బ్లాక్‌అవుట్ నిబంధనలు పాటించడం, వివిధ అత్యవసర ప్రతిస్పందన చర్యలను అమలు చేయడం వంటివి ఉంటాయి. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి), అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) సమీపంలోని సున్నితమైన జిల్లాల్లో బాహ్యశక్తుల నుంచి ముప్పు ఎదురైతే ఎలా స్పందించాలో నిజ సమయ (రియల్ టైమ్) దృశ్యాలను ఈ డ్రిల్స్ ద్వారా పునఃసృష్టిస్తారు. పంజాబ్‌లోని కొన్ని సున్నితమైన పౌర ప్రాంతాల్లో (ఆసుపత్రులు, అత్యవసర సేవల విభాగాలు మినహా) పూర్తిస్థాయిలో బ్లాక్‌అవుట్‌ను అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రజలను అప్రమత్తం చేయడానికి సైరన్‌లు మోగించి, ఒత్తిడిలో స్థానిక యంత్రాంగాలు, సహాయ బృందాలు ఎంత సమర్థవంతంగా స్పందిస్తాయో అంచనా వేస్తారు. గతంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన డ్రిల్‌లో కొన్ని కార్యాచరణ లోపాలు వెలుగుచూశాయని, అందుకే అధిక ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ ఫాలోఅప్ డ్రిల్స్ అవసరమయ్యాయని గుర్తించామని ప్రభుత్వ అధికారులు వివరించారు. ఈ చర్యల ద్వారా వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం, ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించే సామర్థ్యం మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు.

# రేపు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు



హైదరాబాద్: దేశంలోని ప్రతిష్ఠాత్మక 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి మే 18న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్2025 పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కానున్నాయి. ఈసారి పరీక్ష నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఐఐటీ కాన్పుర్ ఆ రోజు ఉదయం 10 గంటలకు ర్యాంకులను వెల్లడించనుంది. 1.80 లక్షల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 40 వేల మంది ఉంటారని అంచనా. గత ఏడాది అడ్వాన్స్‌డ్‌లో రిజర్వేషన్ల ప్రకారం కటాఫ్ మార్కుల ఆధారంగా మొత్తం 48,248 మందికి జోసా కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అర్హత కల్పించారు. వారు మాత్రమే ఐఐటీల్లో సీట్లు పొందేందుకు అర్హులు. గత విద్యాసంవత్సరం (202425) 23 ఐఐటీల్లో 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం (202526) స్వల్పంగా సీట్లు పెరిగే అవకాశముంది. ఇప్పటికే ఐఐటీ మద్రాస్ రెండు కొత్త కోర్సులను ప్రవేశపెట్టి.. 80 సీట్లను అదనంగా అందుబాటులోకి తీసుకురానుంది. ఐఐటీ బాంబే నాలుగేళ్ల బీఎస్ ఇన్ అప్లైడ్ జియోఫిజిక్స్ అనే కోర్సును ప్రవేశపెట్టనుంది. అందులో ఎన్ని సీట్లు ఉంటాయన్నది వెల్లడవ్వాల్సి ఉంది.

# గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్

*** సబ్‌ప్లాన్ నిధులను తూ.చ తప్పకుండా ఖర్చుచేస్తున్నాం**

*** ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**







ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: టిఆర్ఎస్ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నామని అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివాసీ నాయకులకు శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు సబ్ ప్లాన్ కింద 17,169 కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో మిగిలిన 1,296 కోట్ల నిధులను క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని వివరించారు. సబ్ ప్లాన్ ద్వారా పథకాలకు నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని శిక్షణకు హాజరైన నాయకులను కోరారు. ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యమని, అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, నివసించేందుకు ఇందిరమ్మ ఇల్లు, అనారోగ్యం పాలైతే పది లక్షల వైద్య పరిమితి కలిగిన ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రాని వారికి రాజీవ్ యువ వికాసం వంటి స్వయం ఉపాధి పథకాలు, విదేశాల్లో చదువుకునే వారికి ఓవర్సీస్ స్కాలర్షిప్, గిరిజనులు భూములు సాగు చేసుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం, పంటలకు గిట్టుబాటు ధర, పామాయిల్ వంటి పంటలకు బై బ్యాక్, సన్నధాన్యానికి బోనస్.. వద్ధులకు పెన్షన్ ఇలా ఏ ఒక్కరిని వదలకుండా సంక్షేమానికి కట్టుబడి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది ఉద్ఘాటించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి ఆత్మగౌరవ నినాదం, 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రతిఫలాలు దక్కాలని ఆలోచనతో సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిధులు రాలేదు ఆత్మగౌరవం అంతకన్నా దక్కలేదు అని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఆత్మగౌరవం, సమ సమాజం సాధ్యమని మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ధరణి పేరుతో రాష్ట్రంలోని భూములను హస్తగతం చేసుకోవడం అన్యాయమని ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల ముందు చెప్పినట్లుగా చేసి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కావాలని అడిగిన ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం రాగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నామని, సంక్షేమ విద్యార్థుల డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ ఛార్జీలు 25% పెంచామని, సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను చూస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనుల కోసం వెయ్యి కోట్లు కేటాయించాం దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు 2006లో అటవీ హక్కు చట్టం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అడవి హక్కుల చట్టం కింద వచ్చిన భూములను సాగు చేసుకునేందుకు గిరిజనులు వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులది అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు ఉచితంగా పంపుసెట్లు, సోలార్ విద్యుత్తు, సాగు చేసుకునేందుకు అవకాడో పామాయిల్ లాంటి మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లాలని, అర్హులైన వారితో దరఖాస్తులు చేయించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి ఇంట్లో ఏ ఏ పథకాలు అందుతున్నాయి, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, యువ వికాసం వంటి పథకాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని రూపొందిస్తున్నామని, ఈ వివరాలను ఇంటింటికి చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బస్టాండ్ సెంటర్ లోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు జెండా ఆవిష్కరణతో పాటుగా సింగరేణిలో విధులు నిర్వహించి ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగులైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ని , మరి కొంతమంది ఉన్నతాధికారులను ఆహ్వానించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు సంఘం నిర్ణయించుకున్న మేరకు శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పలకడం జరిగింది. జూన్ 2 వ తారీకు ఉదయం ఏడు గంటలకు బస్టాండ్ సెంటర్లో గల అమరవీల సూపమర్థ జరిగే కార్యక్రమానికి ఈ సంఘ సభ్యులందరూ సకాలంలో పాల్గొనాలని సంఘ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీ ఎస్ మాథ్యూస్ , ఎండి గౌస్ , ఎన్ మంగపతి, జి లక్ష్మీనారాయణ, పి వీర స్వామి , కే కొమరయ్య , పి రామచందర్, ఎన్ కామేశ్వరరావు , ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని అన్ని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలకు 2025`26 విద్యా సంవత్సరంకు సంబంధించిన నూతన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి శనివారంతెలిపారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు జూన్ 2న పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు యూనిఫారాలు పాఠశాల తెరిచేలోగా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. బడి బాట ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, అన్ని రకాల సౌకర్యాలు విద్యార్థులకు కల్పించడం జరుగుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది తుమ్మ రాజేందర్, రమణా దేవి, శ్రీకాంత్ రెడ్డి, సిఆర్‌పిలు పరుశ రాములు, దేవరాజు, రాజు తదితరులున్నారు.

## రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత టీజెఎఫ్ కే



కూకట్ పల్లి, (ప్రజాస్పూర్తి) : స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలకు కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ దేవి ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కు చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందన్నారు. అక్షరాలను ఆయుధంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాధించిందన్నారు. ఇదే స్పూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల రక్షణే ప్రధాన ధ్యేయం

*** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కార్మికుల రక్షణే ప్రధాన ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి జిఎం కార్యాలయం, వర్క్ షాప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రపంచవ్యాప్తంగా అద్భుతంగా సింగరేణి విస్తరిస్తాం, విస్తరణకు అవసరమైన సమాచారం, సూచనల నియమించామన్నారు. నివేదిక రాగానే కార్యాచరణ చేపడతామన్నారు. వంద సంవత్సరాల పైబడిన అనుభవం ఉన్న సింగరేణిని లాభదాయకమైన టెక్నికల్, మినరల్స్ తవ్వే ఆలోచనలో ఉన్నామన్నారు. రాబోయే 30 సంవత్సరాల కాలం పాటు 22 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసేందుకు కొత్త గనులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ తరువాతే వ్యాపారం.సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే కోటి రూపాయల ప్రమాద బీమా తో పాటు కారుణ్య నియామకం చేపడుతున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సింగరేణి సిఎండి బలరాం పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల లోపు అభయ హస్తం ఇస్తే దోస్తీ లేకుంటే కుస్తీ..



హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి) : స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేస్తే కాంగ్రెస్ తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని దళిత, గిరిజన, ఆదివాసీ జెఎసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం జూన్ 26న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, శనివారం హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్ని, ముత్యపాగ నర్సింగ్ రావ్, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పినపాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరీ ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మి, పినపాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ఓ 9 జీమ్ ప్రారంభం



చర్లపల్లి, (ప్రజాస్పూర్తి) : చర్లపల్లి డివిజన్ చిన్న చర్లపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన పీఆర్ఓ9 జీమ్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ప్రతి ఒకరు ఆరోగ్యముగా వుండాలి అని ఈ రోజుల్లో వ్యాయామం తప్పనిసరి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జీమ్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐన్ స్టీన్ గ్లోబల్ స్కూల్ ప్రారంభం




ఏ ఎస్ రావు నగర్ , (ప్రజాస్పూర్తి) : ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐన్ స్టీన్ గ్లోబల్ స్కూల్ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , స్కూల్ ప్రిన్సిపాల్ సత్యవతి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పద్మశాలి టౌన్షిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ 1 లో బైరి నవీన్ గౌడ్ పర్యవేక్షణలో మల్లారెడ్డి గార్డెన్స్ , ఎల్లారెడ్డి గూడ, కాప్రా లో బిఎల్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కిమ్స్ ఫౌండేషన్ వారి సహకారంతో బిఎల్ఆర్ ట్రస్ట్ మరియు చాముండేశ్వరి గురు దత్త ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం చే జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎఫ్ఎంసీ 11వ జాతీయ నియో ఎఫ్.ఎం సమ్మిట్

హైదరాబాద్, మే 31: తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో 11వ జాతీయ నియో ఎఫ్.ఎం సమ్మిట్ మే 30న అడ్రస్ కన్వెన్షన్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఐటీ విభాగం డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా ఐఏఎస్, ఆదిలాబాద్ కలెక్టర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్, ఎల్ &టీ మెట్రో రైలు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళీ వరదరాజన్, కిమ్స్ సన్‌షైన్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ తదితరులు హాజరయ్యారు. "భవిష్యత్తు కోసం సస్టైనబుల్ ఫెసిలిటీస్: ఏఐ & గ్రీన్ చొరవలు" అనే థీమ్‌తో సాగిన ఈ సమ్మిట్‌లో ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, గ్రీన్ బిల్డింగ్స్, ఎనర్జీ ఎఫిషియెన్సీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. 800కు పైగా కంపెనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ రంగానికి సంబంధించిన తాజా సాఫ్ట్‌వేర్‌లు, ఉత్పత్తులు ప్రదర్శించారు. రౌండ్‌టేబుల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా - ఫ్రంట్‌లైన్ వారియర్లుగా సేవలందించిన టీఎస్ఆర్టీసీ, జలమండలి, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవార్డులు అందుకున్నారు. ఇంకా, ఎల్ &టీ



మెట్రో రైలుకు "బెస్ట్ గ్రీనింగ్ ది ఫ్యూచర్" అవార్డు లభించగా, మొత్తం 42 విభాగాల్లో పురస్కారాలు అందజేశారు. ఐటీ పార్కులు, కమ్యూనిటీలలో సస్టైనబుల్ పద్ధతుల అమలు, ఉద్యోగుల భద్రత, హైబ్రిడ్ వర్క్ మోడల్స్, స్మార్ట్ బిల్డింగ్ సిస్టమ్స్ వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. ఈ సమ్మిట్‌కి టీఎఫ్ఎంసీ అధ్యక్షుడు సత్యనారాయణ మాథలా నాయకత్వం వహించారు. మౌలిక సదుపాయాలపై సలహా కమిటీ ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా ముఖ్యమైన అభివృద్ధిగా నిలిచింది.

## విద్యార్థిని కుటుంబానికి పరామర్శ



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్ : పాలిసెట్‌లో ర్యాంక్ రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని గూడ స్నేహిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి పరామర్శించారు. కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం





*** పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: (పాల్వంచ) పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన మార్కెట్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు..

ప్రజాస్ఫూర్తి, కాప్రా : నూతనంగా ఏర్పడిన కుషాయిగూడ మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి శనివారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కార్పొరేట్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

అమరావతి: ఏపీలో మెగా డీఎస్సీ హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఇప్పటికే cse.ap.gov.inలో అందుబాటులో ఉండగా.. వాట్సప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేసి హాల్‌టికెట్లు పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అభ్యర్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. "మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి" అని లోకేశ్ అన్నారు.



జూన్ 6 నుంచి 30 వరకు మెగా డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం ఏప్రిల్ 20నుంచి మే 15వరకు దరఖాస్తులు ఆహ్వానించగా.. అన్ని పోస్టులకు దాదాపు మూడున్నర లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

## స్థానికులకు గుడ్ న్యూస్.. రేపు శ్రీవారి దర్శన టోకెన్ల జారీ



ప్రతి నెలా తొలి మంగళవారం (జూన్ 3వ తేదీ) స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా జూన్ 1వ తేదీ ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనుంది. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియం కౌంటర్లతో పాటు తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో భక్తులకు ఉదయం 5 గంటల నుంచి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.



## అమరావతిలో క్వాంటం వ్యాలీ.. ఎంవోయూను ర్యాటిఫై చేస్తూ ఉత్తర్వులు

అమరావతి: అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటుపై ఏపీ ఐటీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఎంవోయూను ర్యాటిఫై చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీని నిర్మాణానికి మూడు సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎం సంస్థలు దీన్ని నిర్మించనున్నాయి. క్వాంటం పార్క్‌లో ఐబీఎం.. 156 క్యూబిట్ క్వాంటం సిస్టం 2ను ఏర్పాటు చేయనుంది. టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సర్వీసెస్, సొల్యూషన్స్ సేవలు, క్వాంటంపై పరిశోధన, హైబ్రిడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్ అందించనుంది. క్లైంట్ నెట్‌వర్క్, స్టార్టప్‌ల నిర్వహణకు ఇంజినీరింగ్ నైపుణ్యాలను ఎల్ అండ్ టీ అందించనుంది. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ సిద్ధం కానుంది.

## తిరుమలలో మళ్లీ వైకాపా కుట్రలు మొదలయ్యాయి

**: మంత్రి నారా లోకేశ్**

అమరావతి: కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మళ్లీ వైకాపా కుట్రలు మొదలయ్యాయని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. నిన్న తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో నిరసన వ్యక్తం చేసింది కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైకాపా నేత బద్దిలి అచ్చారావు అని తెలిపారు. పథకం ప్రకారం అతడితో వైకాపా పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించి.. వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని వెల్లడించారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

## వేగం పుంజుకున్న మెట్రో.... రంగంలోకి వివిధ ఆర్థిక సంస్థలు..!



రాష్ట్ర విభజన సమయంలో విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్టుకు అటు మోడీ ప్రభుత్వం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 201419 చంద్రబాబు హయాంలో కొంతమేర అడుగులు పడ్డాయి. ఆ తర్వాత అధికారం మారడంతో మెట్రో అంశం అప్పుడప్పుడు చర్చకు వచ్చేది. అలా కాలం గడిచిపోయింది. ఇదిలా ఉంటే 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మెట్రోకు మళ్లీ కొత్త ఊపు వచ్చింది. పెరుగుతున్న జనాభా, ప్రయాణాలు, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని విజయవాడ, విశాఖలో మెట్రో రైలు ఏర్పాటు చేసేందుకు రూట్ మ్యాప్ ఖరారు చేసింది. దీంతో ఆయా ప్రాంతాల్లో భూ సేకరణకు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే భూ నిర్వాసితులతో చర్చలు జరిపింది. ప్రస్తుతం విశాఖ తొలుత దశ మెట్రోకు పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తులు చేసింది. ఈ ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెన్సీని నియమించింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మెట్రో ప్రాజెక్టుకు పునాది రాయి వేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తొలి దశలో రూ. 11,498 కోట్ల అంచనాల వ్యయంతో మొత్తం 46.23 కిలో మీటర్ల పొడవునా మూడు ప్రధాన కారిడార్లలో 42 స్టేషన్లు నిర్మించాలని ప్రణాళికలు రూపొందించింది. స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మడి జంక్షన్ వరకూ సుమారు 34.40 కిలో మీటర్ల మొత్తం 29 స్టేషన్లు, అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీస్ వరకూ 5.07 కి.మీ మేర 6 స్టేషన్లు, తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ 6.75 కిలో మీటర్లు 7 స్టేషన్లు ఇలా మూడు కారిడార్లగా మెట్రో రైలును ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం భూసేకరణ పనుల్లో వేగం పెంచారు. ఈ బాధ్యతను కలెక్టర్లకు అప్పగించారు. అలాగే ప్రాజెక్టు అవసరాలను తీర్చడానికి వివిధ ఆర్థిక సంస్థలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఆర్థిక సంస్థలతో చర్చలు సఫలం అయి మెట్రో ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రారంభమై వేగంగా పూర్తి అవుతుందేమో చూడాలి.

# కేసీఆర్‌కు ఒక కన్ను భారాస .. రెండో కన్ను జాగృతి సంస్థ: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ''కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదు.



కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరికావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చింపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలి'' అని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పులే, సావిత్రిబాయి పులే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ''రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలి'' అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు: సీఎం

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గోశాలల ఏర్పాటు కోసం కమిటీని నియమించాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించిన డిజైన్లను నాలుగైదు రోజుల్లో ఖరారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధశాఖల అధికారులతో సీఎం సమీక్ష



నిర్వహించారు. గోశాలల ఏర్పాటుపై కమిటీ అధ్యయనం చేసి.. గడువులోగా పూర్తి స్థాయి ప్రణాళిక రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. తొలి విడతలో పశు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, దేవాలయాల భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇరుకుగా గోవులను బంధించినట్టుగా ఉండకూడదని, స్వేచ్ఛగా తిరిగేలా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని సీఎం స్పష్టం చేశారు. కనీసం 50 ఎకరాల్లో నిర్మించేందుకు వీలుగా స్థలాలను గుర్తించాలన్నారు. గోశాలల నిర్వహణలో ధార్మిక సంస్థలను భాగస్వామ్యం చేసే అంశం పరిశీలించాలని సూచించారు.

## వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: భట్టి

పాల్వంచ: ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ''వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం



రూ.12,500 కోట్లు కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే'' అని భట్టి విక్రమార్క వివరించారు.

## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా: బండి సంజయ్

హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. ''భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్‌భారాస మాత్రమే కలిసి పనిచేశాయి. వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను



మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుంది '' అని బండి సంజయ్ అన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలను గ్రాండ్ సక్సెస్ చేశాం.. మంత్రి జూపల్లి

హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం కావడంపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ వేడుకలను తెలంగాణలో ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మిస్ వరల్డ్ సంస్థ, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొన్న పోటీదారులు, అధికారులు,



అవిశ్రాంతంగా శ్రమించిన బృందాలు, విభాగాలు సహాయకుల అసమానమైన అంకితభావం, సమన్వయంతో కృషి చేసిన వారికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల ఈ ఈవెంట్ ఇంత గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు. అందరి సహకారంతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగామని పేర్కొన్నారు. సాంస్కృతిక వినిమయాన్ని ప్రోత్సహిస్తూ.. తెలంగాణను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలిపే అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సమాయత్తంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదే అంకిత భావంతో తెలంగాణ పర్యాటకాన్ని మరింత ప్రమోట్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మిస్ వరల్డ్ 2025 విజేతకు మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ములుగులో లొంగిపోయిన 8 మంది మావోయిస్టులు

ములుగు: నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, ఏరియా కమిటీ సభ్యులు ఇద్దరు, పార్టీ సభ్యులు ముగ్గురు, మిలీషియా సభ్యులు ఇద్దరు ఉన్నారు. వీరంతా ములుగు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జనజీవన స్రవంతిలో కలిశారు.




## బాధితుల ఫిర్యాదులను నమోదు చేయండి.. డీజీపీ

వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్లలో బాధితులు అందజేస్తున్న ఫిర్యాదులను నమోదు చేయాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ యూనిట్ల నుంచి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో శనివారం డిజిపి కార్యాలయంలోసమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... శాంతి భద్రతల సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు పోలీస్ స్టేషన్ కి వస్తారని, వారి ఇస్తున్న ఫిర్యాదులను నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు. దీనివల్ల కేసుల సంఖ్య పెరుగుతుందేమో? అనే సందేహాలు పెట్టుకోవద్దని కేసులు పెరిగినప్పటికీ పోలీసు అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఎవరూ ప్రశ్నించరని తెలిపారు. కేసులు నమోదు చేసిన తర్వాత దర్యాప్తులో వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. బాధితులకు సరైన న్యాయం జరిగినప్పుడే ప్రజల్లో అభిమానాన్ని, విధి నిర్వహణలో సంతృప్తిని పొందవచ్చన్నారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా ఇటీవల పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించినప్పుడు దాదాపు పది పోలీస్ స్టేషన్లో 100 శాతం ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. మహిళా పోలీస్ సిబ్బంది సేవలను




సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల అడిషనల్ డీజీపీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ.... స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును సమీక్షించేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ ఉపయోగపడుతుందని, ఫిర్యాదుదారులకు క్యూఆర్ కోడ్ పట్ల అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.



ఒకప్పుడు చందమామను చూపిస్తూ.. గోరుముద్దలు తినిపించేది అమ్మ! పిల్లాడు ఆరోగ్యంగా పెరిగేవాడు. ఇప్పుడు.. సెల్‌ఫోన్ చేతికిచ్చి, ముద్దలు తినిపిస్తుంది. నాన్నేమో.. ట్యాబ్ చూపిస్తూ లాల పోస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదుగుతున్న చిన్నారులను.. పసితనంలోనే అనేక రుగ్మతలు చుట్టుముడుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత కొన్నిరకాల వ్యాధులకు కారణం అవుతున్నది. అందులో ఒకటి ఆటిజం. సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వాడకం పెరిగేకొద్దీ ఆటిజం సమస్య హెచ్చుతున్నది.

# ఎండల్లో తప్పు చేయకండి!

ఎండాకాలం వచ్చిందంటే చర్మానికీ, శరీరానికీ అవసరాలు మారతాయి. దానికి తగ్గట్టు కొన్ని విషయాల్లో మనమూ మారతాం. అక్కడే తప్పు చేసే అవకాశం ఉంది. ఇవి అవసరాలు కాదు, అనర్థాలు అంటున్నారు చర్మ, ఆరోగ్య నిపుణులు.

### ఇంట్లో అక్కర్లేదు

సన్‌స్క్రీన్ బయటికెళ్లేప్పుడు మాత్రమే రాసుకోవాలి. ఇంట్లో ఉన్నా, కారులో వెళ్తున్నా అక్కర్లేదు అనుకోవడం అపోహ మాత్రమే. మనం ఎక్కడ ఉన్నా మన చుట్టూ ఉండే వెలుతురులో చర్మానికి హాని చేసే అతినీల లోహిత కిరణాలు ఉంటాయి. కాబట్టి తప్పకుండా ఈ సమయంలో సన్‌స్క్రీన్ వాడాలి.

### కడుగుతూనే ఉండాలి

ఎండాకాలం వచ్చిందంటే అదేదో యాడ్‌లో 'కడుగు బాబు కడుగు' అన్నట్టు మొహాన్ని మాటిమాటికీ నీళ్లతో కడుగుతుంటారు. ఇది ఎండవేళ చర్మానికి హాయిని కలిగించి, తేమగా ఉంచుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఇలా మాటిమాటికీ నీటితో చర్మాన్ని కడగడం వల్ల 'ట్రాన్స్ ఎపిడెర్మల్ వాటర్ లాస్ (టీఈడబ్ల్యూఎల్)' అని పిలిచే ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో చర్మం తేమను కోల్పోయి పొడిబారుతుంది.

### అద్దైతే చాలు

వేసవిలో ఏ వీధి మూలన చూసినా మజ్జిగ, పుదీనా రసం కుండలు, జీరా నీళ్లు, నిమ్మరసాలు దొరుకుతుంటాయి. ఎండవేళ చలువ చేస్తాయన్న ఉద్దేశంతో వాటిని స్వేచ్ఛగా తాగుతుంటారు. కానీ, ఇలా బయట దొరికేవి తాగేప్పుడు అక్కడ ఎంత పరిశుభ్రత పాటిస్తున్నారు, ఎలాంటి నీళ్లు వాడుతున్నారులాంటివి గమనించాలి. లేకపోతే పొట్టకు లేనిపోని తంటా తెచ్చినట్టే.

### అన్నీ తాగొచ్చు

ఎండవేళ శరీరంలో నీటి స్థాయుల్ని నిలిపి ఉంచేందుకు ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. కాబట్టి మంచీ చెడులతో సంబంధం లేకుండా ఏమైనా తాగొచ్చు అనుకోవడం పొరపాటు. కేవలం మజ్జిగ, కొబ్బరినీళ్ల లాంటి సంప్రదాయ ఆరోగ్యకర పానీయాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. మిల్క్‌షేక్‌లు, శీతల పానీయాల్లాంటి హై క్యాలరీ డ్రింకులను ఏ కాలంలో అయినా పక్కన పెట్టేయాల్సిందే.



# ఆటిజం.. అరువు తెచ్చుకుంటున్నం!

**మన దేశంలో ప్రతి 80మంది చిన్నారుల్లో ఒకరికి ఆటిజం సమస్య ఉండవచ్చనేది ఒక అంచనా. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆటిజంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఏప్రిల్ 2న 'వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే' నిర్వహిస్తున్నది. అసలు ఈ ఆటిజం అంటే ఏంటి, అది ఎందుకు వస్తుంది, రావడానికి గల కారణాలేంటి? దాని లక్షణాలు, ఆటిజం వల్ల పిల్లల్లో ఎలాంటి అనారోగ్యం ఏర్పడుతుంది? ఈ సమస్యను ఎలా గుర్తించాలి, నిర్ధారణ పద్ధతులు, చికిత్సా విధానం తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.**

**ఆటిజం** అనేది బయటికి కనిపించే ఒక రకమైన మానసిక వ్యాధి లక్షణం. చాలా ఆటిజం కేసుల్లో మాటలు మొదట్లో వస్తాయి. కానీ రెండేండ్లు వచ్చేసరికి మాటలు ఆగిపోతాయి. దీనినే 'రిగ్రెషన్' అంటారు. చాలామంది పిల్లల్లో మొదటి రెండేండ్లలోపే ఇది జరుగుతుంది. ఆటిజం సమస్య ఉన్న చిన్నారుల్లో నాలుగైదు ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి.

1. భావ వ్యక్తీకరణ లేకపోవడం. అది భాష పరంగా గానీ, హావభావాలు వ్యక్తపరచడంలో గానీ సమస్య ఉంటుంది. అంటే వాళ్లు సరిగ్గా మాట్లాడలేరు.
2. ఇతరుల భావాలను గ్రహించలేరు. అంతేకాదు వారి భావోద్వేగాలను వ్యక్తపర్చలేరు.
3. సామాజిక బాంధవ్యాలు తెలియదు. అంటే ఇతరులతో కలిసి ఆడుకోవడం, కలివిడిగా ఉండటానికి ఇష్టపడరు. ఒంటరిగా ఉండాలని కోరుకుంటారు.
4. చేసిన పనినే మళ్లీ మళ్లీ చేస్తుంటారు.
5. ఈ చిన్నారుల్లో మానసిక పరిణతి తక్కువగా ఉంటుంది.

ఈ లక్షణాలన్నీ ఆటిజం పిల్లల్లో ప్రాథమికంగా కనిపిస్తుంటాయి. ఈ సమస్యలతో సతమతమవుతున్న వారిని ఆటిజం బాధితులుగా పరిగణిస్తారు.



### కారణాలు

- ఆటిజం సమస్యకు ఒక ప్రత్యేకమైన కారణమని ఏదీ లేదు. సాధారణంగా 9 నెలల నుంచి 18 నెలలు వచ్చే వరకు పిల్లలు భావాలను వ్యక్తీకరించడంతో పాటు, గ్రహించడం, భాష నేర్చుకోవడం చేయగలుగుతారు. ఈ వయసులో చిన్నారులకు ఫోన్‌లు, టీవీ, ట్యాబ్ లాంటివి అలవాటు కావడం వల్ల భావ వ్యక్తీకరణ, భాష నేర్చుకోవడం దెబ్బతింటుంది. స్క్రీన్ టైమ్‌కి అలవాటు పడితే ఈ సమస్యలు వస్తాయి.

అమెరికన్ పీడియాట్రిక్ సొసైటీ ప్రకారం మొదటి 3 సంవత్సరాల వరకు పిల్లలను ఫోన్, టీవీకి దూరంగా ఉంచడం మంచిది. వాటికి అలవాటుపడితే ఆటిజం వచ్చే ప్రమాదం ఉందని సదరు సొసైటీ హెచ్చరించింది.

- బహుళ భాషలను నేర్చుకోవాల్సి రావడమూ పిల్లల్లో ఆటిజం సమస్యకు కారణం కావొచ్చు. చిన్నారులకు మాటలు వచ్చే క్రమంలో.. తల్లిదండ్రులు వేర్వేరు భాషల్లో మాట్లాడటం వల్ల, పిల్లలకు ఏ భాషను స్వీకరించాలో అర్థం కాదు. వాళ్లు అయోమయానికి గురై భాషపై పట్టుచిక్కకపోవడం వల్ల ఆటిజానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి.
- యాంటీ బయోటిక్స్ లాంటి ఔషధాలు ఎక్కువగా వాడటం కూడా ఆటిజానికి దారి తీయొచ్చు.
- ఐవీఎఫ్ ద్వారా జన్మించిన పిల్లల్లో కూడా ఆటిజం రిస్క్ కనిపిస్తున్నది.
- 18 నెలల వయసులో పిల్లలకు ఇచ్చే ఎంఎంఆర్ టీకా వల్ల కూడా ఆటిజం వస్తుందనేది ప్రజల్లో ఉన్న ఒక అపోహ మాత్రమే. దానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేవు.

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. పిల్లల పెంపకంలో పెద్దల పాత్ర అధికంగా ఉండేది. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, మేనమామ, అత్తయ్య, చిన్నాన్న, పిన్ని... ఇలా ఎవరో ఒకరు పిల్లలతో సమయం గడిపేవారు. అప్పట్లో సెల్‌ఫోన్‌లు, ట్యాబ్‌ల ఊసే లేదు. మనుషుల మధ్య కమ్యూనికేషన్ ఎక్కువగా ఉండేది. నిరంతరం వారి మధ్య ఉండటం వల్ల పిల్లల్లో భాషా వికాసం బాగా ఉండేది. హావభావాల వ్యక్తీకరణతో పాటు మానసిక పురోగతిలోనూ వయసుకు తగ్గ పరిణతి కనిపించేది. కానీ, ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల ఉనికి గణనీయంగా తగ్గిపోయింది. నూటికి 90 శాతం న్యూక్లియర్ ఫ్యామిలీలే ఉంటున్నాయి. దీనికితోడు తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం వల్ల పిల్లలు అధిక సమయం ఒంటరిగా గడపాల్సి వస్తున్నది. మనుషులతో కన్నా డిజిటల్ కమ్యూనికేషన్ ఎక్కువైంది. ఏడాది వయసున్న పిల్లలు కూడా సెల్‌ఫోన్, ట్యాబ్‌తో ఆడుకోవడం కనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితులు సైతం ఆటిజానికి దారితీసే అవకాశాలు లేకపోలేదు.

### లక్షణాలు

- పిల్లలు తల్లిదండ్రుల కండ్లలోకి కూడా నేరుగా చూడలేకపోవడం
- పేరుపెట్టి పిలిచినా వెంటనే స్పందించకపోవడం
- ఇతర పిల్లలతో కలిసి ఆడుకోకపోవడం
- ఒంటరిగా ఉండేందుకే ఇష్టపడటం
- ఒకే రకమైన బొమ్మతో మాత్రమే ఆడుకోవడం, మరో బొమ్మ ఇస్తే తీసుకోకపోవడం
- కొందరు పిల్లల్లోనైతే స్పర్శ, వాసన, చూపు, వినికిడి వంటి జ్ఞానేంద్రియ వ్యవస్థ అసంబద్ధంగా ఉంటుంది.

ఈ లక్షణాలన్నీ మొదటి మూడు సంవత్సరాల్లోపు కనిపిస్తాయి.

### రోగ నిర్ధారణ పద్ధతులు

**ప్రత్యేక** లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలి. ఆటిజాన్ని నిర్ధారించేందుకు ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఎలాంటి వైద్య పరిజ్ఞానం గానీ, రోగ నిర్ధారణ పద్ధతులు గానీ అందుబాటులో లేవు. కేవలం అనుభవజ్ఞులైన సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు మాత్రమే సమస్యను కొన్ని రకాల పరీక్షల ద్వారా నిర్ధారించగలరు.

### చికిత్సా పద్ధతులు

ఆటిజానికి సంబంధించిన లక్షణాలను ఎంత త్వరగా గుర్తించి, సరైన థెరపీలను అందించగలిగితే అంత మంచిది. 6 నెలల్లోనే 50 శాతం సమస్యను నివారించవచ్చు. కనీసం 3 సంవత్సరాల్లోపు సమస్యను గుర్తించి చికిత్స అందిస్తేనే ఫలితం ఉంటుంది. ఈ 3 సంవత్సరాల గోల్డెన్ టైమ్ దాటిపోతే ఎలాంటి చికిత్సలు అందించినా ఫలితం ఆశించిన మేరకు ఉండకపోవచ్చు. ఆటిజం బాధిత చిన్నారులకు ప్రధానంగా మూడు రకాల థెరపీలతో చికిత్స అందిస్తారు. అందులో 1.ఆక్యుపేషనల్ థెరపీ 2. బిహేవియర్ థెరపీ 3. స్పీచ్ థెరపీ

**1.ఆక్యుపేషనల్ థెరపీ:**

పిల్లల్లో ప్రారంభ దశలో జ్ఞానేంద్రియాలు అసంబద్ధంగా ఉన్నట్లు గుర్తిస్తే, ఆక్యుపేషనల్ థెరపీ అందించవచ్చు. దీని వల్ల ఐదు జ్ఞానేంద్రియాలు నియంత్రణలోకి వచ్చి, సమస్య దాదాపుగా పరిష్కారమవుతుంది.



**2.బిహేవియర్ థెరపీ:**

బిహేవియర్ థెరపీతో పిల్లల అసాధారణ ప్రవర్తనకు సంబంధించిన సమస్యలు పరిష్కరించవచ్చు.

**3. స్పీచ్ థెరపీ:**

ఆటిజం పిల్లల విషయంలో స్పీచ్ థెరపీ చాలా ముఖ్యమైంది. మొదటి రెండు థెరపీలు... అంటే ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీల తర్వాతే స్పీచ్ థెరపీ ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడే ఇది ప్రభావవంతంగా పనిచేస్తుంది.

### సలహాలు

- ప్రారంభ దశలోనే గుర్తించి నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.
- మూడేండ్లలోపు పిల్లలను బ్లూ లైట్‌కు దూరంగా ఉంచాలి. అంటే సెల్‌ఫోన్స్, ట్యాబ్స్, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఇవ్వకూడదు.
- పిల్లలకు ఎలక్ట్రానిక్ పరికరాలు ఇచ్చి, ఒంటరిగా వదిలేయకుండా వారితో తల్లిదండ్రులు లేదా ఇతర కుటుంబ సభ్యులు గడపడం ఉత్తమం.





# నిద్రలోనూ సుఖం లేదు!

**శారీరక** శ్రమకు, మానసిక ఆందోళనకు చక్కని ఔషధం నిద్ర. ఆరు గంటలు ఆదమరచి నిద్దరోతే.. సమస్యలన్నీ పరారైన అనుభూతి కలుగుతుంది. కానీ, సుఖమెరుగని నిద్ర.. అతివలకు అంతగా అందడం లేదని సర్వేల సారాంశం. స్లీప్ ఫౌండేషన్ ఇచ్చిన నివేదిక.. పురుషుల కన్నా స్త్రీలు నిద్రలేమితో ఎక్కువగా బాధపడుతున్నారని తేల్చింది. ఉద్యోగం, ఇల్లు, పిల్లలు, ఇతర బాధ్యతలతో మల్టీ టాస్కింగ్ చేస్తున్న మహిళలు సరైన నిద్ర లేక సతమతమవుతున్నారని నివేదిక సారాంశం. ఇందుకు కారణాలూ లేకపోలేదు. రుతుక్రమంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్లలో హెచ్చుతగ్గులు నిద్రకు భంగం కలిగిస్తాయి. ముఖ్యంగా రుతుస్రావం ముందు, మెనోపాజ్ సమయంలో వేడి ఆవిర్లు, రాత్రి చెమటలు నిద్రను భంగపరుస్తున్నాయని పరిశోధకులు తేల్చారు. అంతేకాదు గర్భిణిగా ఉన్నప్పుడు హార్మోన్లలో చోటుచేసుకునే మార్పుల కారణంగా శారీరక అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది నిద్ర నాణ్యతపై గణనీయంగా ప్రభావం చూపుతుందట. ఈ నిద్రలేమి హృదయ సంబంధ వ్యాధులు, మానసిక రుగ్మతలకు దారి తీస్తుందని ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుఖనిద్రకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవడం అవసరమని సూచిస్తున్నారు.

# స్నానం తర్వాత బ్రషింగా?

**ఒక్కోసారి** హడావుడిగా, ఏదో ఆలోచనలో ఉండి బ్రష్ చేసుకోలేదనే విషయం మరిచిపోయి స్నానం చేసేస్తుంటాం. తర్వాత గుర్తొచ్చి అప్పుడు బ్రష్ చేసుకుంటాం. ఇది ఎప్పుడో పొరపాటున ఒకసారి జరిగితే పర్వాలేదు. కానీ, అదే అలవాటుగా మారితే మాత్రం చర్మానికి నష్టమేనని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మనం పళ్లు తోముకున్నప్పుడు బ్యాక్టీరియా నోటి నుంచి చర్మం మీదకు చేరే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల నోటి చుట్టూ, గడ్డం చుట్టూ ఇరిటేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. తర్వాత అది నెమ్మదిగా మొటిమలకు కారణమవుతుంది. బ్రష్ చేసే సమయంలో చర్మం మీదికి బదిలీ అయిన బ్యాక్టీరియా వల్ల చర్మం మీద పగుళ్లు కూడా ఏర్పడవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందుకే స్నానానికి ముందే బ్రష్ చేసుకోవడం సురక్షితం. ఒకవేళ స్నానం తర్వాత బ్రష్ చేయాల్సి వస్తే ముఖాన్ని మరోసారి సబ్బుతో లేదా ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.



# ముందే తినేయాలి!

**రోజూ వీలైనంత త్వరగా భోజనంచేస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గుతుందట. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం పరిశోధకులు 1,03,389 మంది నుంచి ఆహార విధానాలు, గుండె రక్తనాళాల జబ్బులకు సంబంధించిన సమాచారం సేకరించారు. వీరిలో 79 శాతం మంది మహిళలే. పరిశోధనలో పాల్గొన్నవాళ్ల సగటు వయసు 42 ఏండ్లు..**

**వయసు,** లింగం, కుటుంబ పరిస్థితి మొదలైన సామాజిక పరిస్థితులు, ఆహారంలో పోషకాల నాణ్యత, జీవనశైలి, నిద్రా చక్రాన్ని పరిశోధకులు పరిగణనలోకి తీసుకున్నారు. పొద్దున్నే టిఫిన్ చేయకుండా భోజనం చేసేవారిలో ఒక్కో గంట ఆలస్యానికి గుండె రక్తనాళాల వ్యాధుల తీవ్రత 6 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుక్కొన్నారు. అంటే పొద్దునే 9 గంటలకు తినే వ్యక్తికి 8 గంటలకే తిన్న వ్యక్తితో పోలిస్తే గుండె రక్తనాళాల జబ్బుల ముప్పు 6 శాతం ఎక్కువగా ఉంటుందన్న మాట. 9 తర్వాత ఒక్కో గంట గడుస్తుంటే ఈ ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది. అయితే, ముందురోజు రాత్రి చివరి భోజనానికి, తర్వాతి రోజు ఉదయం భోజనానికి మధ్య విరామం ఎక్కువగా ఉంటే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తక్కువట. అలా ఈ పరిశోధన రోజూ పొద్దున, సాయంత్రం భోజనాలు వీలైనంత త్వరగా ముగించేయాలని వెల్లడిస్తున్నది. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్ అధ్యయనం ప్రకారం ప్రపంచ ప్రజల్లో మరణాలకు కారణమయ్యే వ్యాధుల్లో గుండె రక్తనాళాల సమస్యలే ముందువరుసలో ఉన్నాయి.



2019లో గుండె సమస్యలతో 18.6 మిలియన్ల మంది మరణించారు. వీటిలో 7.9 శాతం మరణాలకు ఆహారపు అలవాట్లే ప్రధాన కారణంగా నిలిచాయి. అంటే... ''ఈ తరహా వ్యాధుల పుట్టుక, అభివృద్ధిలో ఆహారం కీలకపాత్ర పోషిస్తున్నదని తెలుస్తుంది. పశ్చిమ దేశాల సమాజాల ఆధునిక జీవనశైలి రాత్రి భోజనం మరీ ఆలస్యంగా చేయడం, పొద్దునే టిఫిన్ తీసుకోకపోవడం మొదలైన ఆహారపు అలవాట్లకు దారితీసింది. అయితే, ఉదయం, రాత్రి భోజనాలు వీలైనంత తొందరగా ముగించుకునే అలవాట్లను స్వీకరిస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గించుకోవచ్చు'' అని పరిశోధకులు పేర్కొన్నారు.

# గ్లైఫోసేట్.. గర్భిణులకు ముప్పు

**గ్లైఫోసేట్‌ను** పంటల్లో కలుపు నివారణకు వాడతారు. ఇది పంటలకు హాని కలిగించకుండానే కలుపును నిర్మూలిస్తుంది. కాబట్టి, రైతులు దీన్ని విస్తృతంగా వాడుతున్నారు. ఏండ్ల తరబడి జరిగిన అధ్యయనాల ద్వారా గ్లైఫోసేట్ మనుషుల్లో క్యాన్సర్‌కు కారణం కావచ్చని భావిస్తున్నారు. ఆహారం రూపంలో అంతగా హాని కలిగించనప్పటికీ గ్లైఫోసేట్ ఆధారిత రసాయనాలు మనుషులను వివిధ రకాలుగా ప్రభావితం చేస్తాయి. చర్మం మండుతుంది. శ్వాసిస్తే ముక్కు రంధ్రాల్లో ఇబ్బందిగా ఉంటుంది. కొన్నిసార్లయితే తీవ్రతను బట్టి కాలేయం, కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది. మరణం కూడా సంభవించవచ్చు. అంతేకాదు... గ్లైఫోసేట్ గర్భిణుల మీద మరింత దుష్ప్రభావం చూపుతుంది. గర్భధారణ సమయం ఏ కొంచెం తగ్గినా కూడా పుట్టబోయే శిశువు జీవితంపై ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుంది. పైగా బిడ్డ పుట్టకముందే శాశ్వత నష్టం కూడా జరగవచ్చు. బిడ్డ పుట్టిన తర్వాత కూడా శరీర పెరుగుదలకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. గర్భిణులపై గ్లైఫోసేట్ ప్రభావం గురించి అమెరికాకు చెందిన 'ది ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ యూనిట్' జరిపిన సర్వేలో ఈ వివరాలు తెలిశాయి.



అధ్యయనం కోసం పరిశోధకులు 18– 40 సంవత్సరాల మధ్య వయసున్న 77 మంది మహిళల్ని ఎంచుకున్నారు. వీరిని 2015 జూన్ నుంచి 2016 జూన్ వరకు పరీక్షించారు. వీరి మూత్రం నమూనాల్లో దాదాపు 93 శాతం మందిలో గ్లైఫోసేట్ అవశేషాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నట్టు గుర్తించారు. పట్టణ మహిళలతో పోలిస్తే గ్రామీణుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్టు ఈ అధ్యయనంలో తేలింది. మొదట్లో దీనికి కారణం నీళ్లు కావచ్చని అనుకున్నారు. కానీ కలుపు నివారణకు గ్లైఫోసేట్ వాడటం వల్ల ఆయా పంటలను ఆహారంగా తీసుకోవడంతో ఈ దుస్థితి దాపురించిందని ఇప్పుడు అనుమానిస్తున్నారు. ఇది చిన్న అధ్యయనమే అయినప్పటికీ ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలనేది పరిశోధకుల హెచ్చరిక. మరో విషయం... గర్భిణులు తమ తొలి మూడు నెలల కాలంలో ఈ కలుపు నివారిణికి దూరంగా ఉండాలంటున్నారు పరిశోధకులు. లేదంటే తల్లిపాల ద్వారా కలుపుమందు అవశేషాలు పిల్లలకు చేరుకుంటాయి. కాబట్టి, రైతులు కూడా గ్లైఫోసేట్‌కు ప్రత్యామ్నాయాలను వాడాలి. గర్భిణులు తొమ్మిది నెలలపాటు ఈ కలుపుమందు ప్రభావం అసలే పడకుండా జాగ్రత్త వహించాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

### మార్కెట్లో నకిలీ 200, 500 నోట్ల రూపాయలు..

# ఆర్బీఐ కీలక ప్రకటన..!



**న్యూఢిల్లీ:** దేశంలో రూ.200, రూ.500 నకిలీ నోట్ల సంఖ్య వేగంగా పెరిగింది. నకిలీ రూ.500 నోట్లలో 37.3 శాతం పెరుగుదల, నకిలీ రూ.200 నోట్లలో 13.9 శాతం పెరుగుదల ఉంది. అదే సమయంలో రూ. 10, 20, 50, 100, 2000 నకిలీ నోట్లలో తగ్గుదల కనిపించింది. 2024-25లో మొత్తం 2,17,396 నకిలీ నోట్లు పట్టుబడ్డాయి. వాటిలో 4.7 శాతం మాత్రమే ఆర్బీఐ పట్టుకుంది, మిగిలిన 95.3 శాతం ఇతర బ్యాంకుల ద్వారా పట్టుబడ్డాయి. ఈ పెరుగుతున్న నకిలీ కరెన్సీ సామాన్య ప్రజలకు ముప్పుగా మారవచ్చు. అందుకే నకిలీ నోట్లను గుర్తించడం చాలా ముఖ్యం. మీరు అప్రమత్తంగా ఉండటానికి సహాయపడే నిజమైన 500, 200 రూపాయల నోట్ల 17 ముఖ్యమైన గుర్తింపులను తెలుసుకోండి.

#### నిజమైన 500 రూపాయల నోటు ముఖ్య సంకేతాలు:

అసలు రూ. 500 నోటు మహాత్మా గాంధీ సిరీస్‌కు చెందినది. అలాగే రాతి బూడిద రంగులో ఉంటుంది. దీని పరిమాణం 66 మిమీ 150 మిమీ. నోటు ముందు భాగంలో దేవనాగరి లిపిలో '500' అనే సంఖ్య, మహాత్మా గాంధీ చిత్రం, 'భారత్', 'ఇండియా' అనే పదాలు సూక్ష్మ అక్షరాలలో రాసి ఉంటాయి. భద్రత కోసం దీనికి రంగు మారే భద్రతా దారం ఉంది. అది వంగి ఉన్నప్పుడు ఆకుపచ్చ నుండి నీలం రంగులోకి మారుతుంది. 500 విలువైన ఎంబోస్డ్ ప్రింటింగ్, అశోక పిల్లర్ ఎంబ్లెమ్, వాటర్‌మార్క్, కలర్ చేంజింగ్ ఇంక్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. దృష్టి లోపం ఉన్నవారి కోసం ఐదు బ్లీడ్ లైన్లు, రైజ్డ్ మార్కింగ్‌లు కూడా ఉంటాయి. వెనుక వైపు ఎర్రకోట చిత్రం, స్వచ్ఛ భారత్ లోగో, సంవత్సరం, భాషా ప్యానెల్ ఉన్నాయి.

#### నిజమైన 200 రూపాయల నోటును ఎలా గుర్తించాలి?

అసలు రూ.200 నోటు ప్రకాశవంతమైన పసుపు రంగులో ఉంటుంది. 66 మిమీ 146 మిమీ పరిమాణంలో ఉంటుంది. ఇది కూడా మహాత్మా గాంధీ సిరీస్‌లోని ఒక నోట్, ఇందులో మొత్తం 17 భద్రతా లక్షణాలు ఉన్నాయి. ముందు భాగంలో దేవనాగరిలో '200', మహాత్మా గాంధీ చిత్రపటం, రంగు మారుతున్న రూ. 200 చిహ్నం, మైక్రో టెక్స్ట్ ఉన్నాయి. ఇది వంచినప్పుడు ఆకుపచ్చ నుండి నీలం రంగులోకి మారే కలర్ షిఫ్ట్ సెక్యూరిటీ థ్రెడ్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెరిగిన ముద్రణ, రెండు వృత్తాకార చుక్కల మధ్య ఐదు బ్లీడ్ లైన్లు, దృష్టి లోపం ఉన్నవారి కోసం ప్రత్యేక గుర్తింపు గుర్తులను కలిగి ఉంది. వెనుక వైపున సాంచి స్థూపం చిత్రం, స్వచ్ఛ భారత్ లోగో, భాషా ప్యానెల్ ఉన్నాయి.

#### నకిలీ నోట్లపై ఆర్‌బిఐ నివేదిక ఏమి చెబుతుంది?

ఆర్బీఐ నివేదిక ప్రకారం.. 2024-25లో 1,17,722 నకిలీ రూ.500 నోట్లు, 32,660 నకిలీ రూ.200 నోట్లు పట్టుబడ్డాయి. ఈ గణాంకాలు 2023-24 కంటే ఎక్కువ. అయితే, గుర్తించబడిన మొత్తం నకిలీ నోట్ల సంఖ్య 2022-23లో 2,25,769 నుండి 2024-25 నాటికి 2,17,396కి తగ్గింది. చాలా నకిలీ నోట్లు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా పట్టుబడ్డాయని నివేదిక నుండి స్పష్టంగా తెలుస్తుంది. అందుకే సామాన్యులు అప్రమత్తంగా ఉండాలి.

#### నకిలీ నోట్లను నివారించడానికి ఏమి చేయాలి?

నకిలీ నోట్లను నివారించడానికి ఎల్లప్పుడూ నోట్లను జాగ్రత్తగా తనిఖీ చేయండి. ఆర్బీఐ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన 17 భద్రతా లక్షణాలను అర్థం చేసుకోండి. అలాగే దానిని కాంతి కిందకి వంచి నోటును తనిఖీ చేయండి. ముఖ్యంగా రూ.500, రూ.200 వంటి అధిక విలువ కలిగిన నోట్లను తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఎవరికైనా నకిలీ నోటు కనిపిస్తే, వారు వెంటనే సమీపంలోని బ్యాంకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నకిలీ నోట్ల ఉచ్చు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అప్రమత్తత అతిపెద్ద మార్గం.

### జూన్ నెలలో 12 రోజు పాటు

## బ్యాంకులకు సెలవు..




**న్యూఢిల్లీ:** జూన్ నెలలో మీకు బ్యాంకు సంబంధిత పని ఉంటే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. చాలా మంది ప్రతి రోజు బ్యాంకుల పని నిమిత్తం వెళ్తుంటారు. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు మే నెల ముగియనుంది. జూన్ 2025లో భారతదేశంలోని బ్యాంకులు మొత్తం 12 రోజుల పాటు మూసి ఉండనున్నాయి. ఇందులో జాతీయ, ప్రాంతీయ పండుగలు అలాగే సాధారణ వారపు సెలవులు కూడా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ఈ సెలవుల జాబితా ప్రకారం, బ్యాంకు కస్టమర్లు తమ ఆర్థిక పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవచ్చు

**జూన్ 2025 బ్యాంకు సెలవుల జాబితా:**

జూన్ 1 (ఆదివారం) వారపు సెలవు
జూన్ 6 (శుక్రవారం) బక్రీద్ సందర్భంగా కేరళ రాష్ట్రంలో బ్యాంకులు బంద్.
జూన్ 7 (శనివారం) బక్రీద్ (గుజరాత్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, కేరళ మినహా అన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు.)
జూన్ 8 (ఆదివారం) వారపు సెలవు
జూన్ 11 (బుధవారం) సంత్ కబీర్ జయంతి / సాగా దావా (సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు మూసి ఉంటాయి.)
జూన్ 14 (శనివారం) రెండవ శనివారం (అన్ని బ్యాంకులకు సెలవు)
జూన్ 15 (ఆదివారం) వారపు సెలవు
జూన్ 22 (ఆదివారం) వారపు సెలవు
జూన్ 27 (శుక్రవారం) రథయాత్ర / కాంగ్ (ఒడిశా, మణిపూర్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.)
జూన్ 28 (శనివారం) నాల్గవ శనివారం (అన్ని బ్యాంకులకు సెలవు)
జూన్ 29 (ఆదివారం) వారపు సెలవు
జూన్ 30 (సోమవారం) రెమ్నా ని (మిజోరంలో బ్యాంకులు బంద్

ఈ సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించకపోవచ్చు. ఆయా రాష్ట్రాల పండగలు, వివిధ కార్యక్రమాలను బట్టి ఉంటాయని గుర్తించుకోండి. అందుకే కస్టమర్లు తమ తమ రాష్ట్రాల బ్యాంకు సెలవుల జాబితాను తనిఖీ చేయాలని సూచించారు. బక్రీద్ కారణంగా జూన్ 6 (శుక్రవారం) కేరళలోని కొచ్చి, తిరువనంతపురంలో సెలవు ఉంటుంది. జూన్ 7 (శనివారం) బక్రీద్ కారణంగా దేశవ్యాప్తంగా (కొన్ని రాష్ట్రాలు మినహా) బ్యాంకులు మూసి ఉంటాయి. దీని తరువాత జూన్ 8 (ఆదివారం) వారపు సెలవు ఉంటుంది. అంటే ఈ నగరాల్లో 3 రోజుల సుదీర్ఘ వారాంతపు సెలవులు ఉండవచ్చు.

బ్యాంకింగ్ పని ఇలా జరుగుతుంది:

బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎంలు వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా పనిచేస్తాయి. అయితే, చెక్కు క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్ట్, పాస్‌బుక్ అప్‌డేట్‌లు వంటి కొన్ని సేవలు బ్యాంకు శాఖల ద్వారా మాత్రమే సాధ్యమవుతాయి. అందుకే ఈ పనులను సకాలంలో పూర్తి చేయడం మంచిది.






# పంజాబ్‌కు దబిడిదిబిడే!

## రాత మార్చేందుకు రోహిత్ ప్లాన్..

**అహ్మదాబాద్:** రోహిత్ శర్మ తనను ఎందుకు బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని పిలుస్తారో మరోమారు నిరూపించాడు. గుజరాత్ టైటాన్స్‌తో పోరులో విధ్వంసక బ్యాటింగ్‌తో అదరగొట్టాడు హిట్‌మ్యాన్. క్రికెట్‌లో కొందరు బిగ్ మ్యాచ్ ప్లేయర్లు ఉంటారు. వీళ్లు అడపాదడపా రాణిస్తున్నా కీలక పోరుల్లో మాత్రం చెలరేగిపోతారు. తమలోని బెస్ట్ టాలెంట్‌ను బయటకు తీసుకొస్తారు. బిగ్ మ్యాచ్ అని ఒత్తిడి తీసుకోకుండా ప్లాన్స్‌కు తగ్గట్లు ఆడతారు. తమ మీద ఉండే ప్రెజర్‌ను అవతలి జట్టు మీదకు నెడతారు. అలాంటి అరుదైన బిగ్ మ్యాచ్ ప్లేయర్లలో హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఒకడు. కెరీర్‌లో ఎక్కువ మటుకు కీలక మ్యాచుల్లో రాణించాడతను. నిన్న మరోమారు ఇదే పని చేశాడు. ఐపీఎల్-2025లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగాడీ ముంబైకర్. 50 బంతుల్లో 81 పరుగుల విన్నింగ్ నాక్ ఆడాడు. మొదటి ఓవర్ నుంచే గుజరాత్ టైటాన్స్‌ను బ్యాక్ సీట్‌లోకి నెట్టేశాడు రోహిత్. ఫోర్ల మీద ఫోర్లు బాదుతూ ప్రత్యర్థికి చుక్కలు చూపించాడు. భారీ సిక్సులతో బౌలర్లను భయపెట్టాడు. ముంబై భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు హిట్‌మ్యాన్. అందుకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. అయితే రోహిత్ ఇక్కడితో ఆగదలచుకోలేదని తెలుస్తోంది. పంజాబ్ కింగ్స్ కోసం అతడు తన వ్యూహాలకు పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. క్వాలిఫయర్-2లో అయ్యర్ సేన పని పట్టేందుకు స్ట్రాటజీలు పన్నుతున్నాడట. పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ బ్యాటింగ్ యూనిట్ మొత్తం తన చుట్టూ తిరిగేలా కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో కలసి ప్లానింగ్ చేస్తున్నాడని సమాచారం.

#### దూకుడు మంత్రంతో..

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ ఎలిమినేటర్‌లో ఆడి కప్పు కొట్టిన దాఖలాలు లేవు. అయితే ఈసారి ఎలిమినేటర్ గండాన్ని విజయవంతంగా దాటిన ఎంఐ.. క్వాలిఫయర్-2లో పంజాబ్‌తో తాడోపేడో తేల్చుకోనుంది. ఇందులో నెగ్గితే ఫైనల్‌కు చేరుకుంటుంది. అందుకే ఈ మ్యాచ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాడట హిట్‌మ్యాన్. జీటీతో పోరులో ముంబై బ్యాటింగ్‌ను రోహిత్ లీడ్ చేశాడు. ఇదే విధంగా పంజాబ్‌తో మ్యాచ్‌నూ తానే ముందుండి నడిపించాలని అనుకుంటున్నాడట. దూకుడు మంత్రంగా ధనాధన్ షాట్లతో అయ్యర్ సేనపై మెరుపు దాడికి ప్లాన్ చేశాడట. పవర్‌ప్లేలోనే పంజాబ్‌ను కోలుకోకుండా చేయాలని అనుకుంటున్నాడట. మాజీ సారథి ప్లానింగ్‌కు హార్దిక్ కూడా ఎస్ చెప్పాడని.. ఇక ఆచరణే మిగిలిందని తెలుస్తోంది. ఒకవేళ ఇది వర్కౌట్ అయితే మాత్రం పంజాబ్‌కు దబిడిదిబిడేనని.. రోహిత్ విశ్వరూపానికి ఆ జట్టు బౌలర్లు బలవ్వక తప్పదని అంటున్నారు నెటిజన్స్.

## బీసీసీఐకి సెల్యూట్.. తిట్టిన నోళ్లే పొగుడుతున్నాయి!




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ బోర్డు అనవసరంగా తొందర పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాస్త అటు ఇటైనా బోర్డు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే కామెంట్స్ వినిపించాయి. ఇది తప్పు అంటూ కొందరు బోర్డును ఏకిపారేశారు. అయితే అవే నోళ్లు ఇప్పుడు బీసీసీఐని మెచ్చుకుంటున్నాయి.

ఐపీఎల్-2025 ఇప్పుడు చివరి అంకానికి చేరుకుంది. ప్లేఆఫ్స్ మ్యాచులు దాదాపుగా ముగింపునకు చేరుకున్నాయి. పంజాబ్ కింగ్స్-ముంబై ఇండియన్స్ మధ్య జరిగే క్వాలిఫయర్-2తో అందరి ఫోకస్ ఫైనల్ మ్యాచ్ మీదకు షిఫ్ట్ కానుంది. అయితే కొన్ని రోజుల కింద వరకు క్యాష్ రిచ్ లీగ్ రీస్టార్ట్ అవుతుందని ఎవరూ అనుకోలేదు. భారత్-పాకిస్థాన్ నడుమ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఐపీఎల్ మధ్యలోనే ఆగిపోయిన సంగతి తెలిసిందే. అర్ధాంతరంగా నిలిచిపోయిన సీజన్ మళ్లీ పట్టాలెక్కడం కష్టమేనని అంతా అనుకున్నారు. ఇండో-పాక్ ఉద్రిక్తతల కారణంగా విదేశీ ప్లేయర్లు సొంతూళ్లకు కూడా వెళ్లిపోయారు. అయితే చక్రం తిప్పిన బీసీసీఐ.. ఏం అనుకుందో అది సాధించి చూపించింది.

#### ఫ్రాంచైజీలతో కలసి..

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గవని చాలా మంది భావించారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు ఒప్పుకున్నా.. కొన్నాళ్ల పాటు పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాదని భావించారు. అందుకే మెజారిటీ స్పోర్టింగ్ ఈవెంట్స్ వాయిదా వేశారు. అయితే బీసీసీఐ మాత్రం భారీ ముందడుగు వేసింది. ఎలాగైనా ఐపీఎల్‌ను రీస్టార్ట్ చేయాలని నిర్ణయించింది. టోర్నీ నిర్వహణ, భద్రతపై కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే రంగంలోకి దిగింది. ఫ్రాంచైజీలతో కలసి ప్లానింగ్ చేయడమే గాక అమలు చేయడం మొదలుపెట్టింది. విదేశీ స్టార్లను తిరిగి భారత్‌కు రప్పించింది. మ్యాచుల కోసం స్టేడియాలను శరవేగంగా సిద్ధం చేసింది.

భారత్-పాక్ మధ్య మళ్లీ యుద్ధం మొదలవదనే గ్యారెంటీ లేదు. ఈ నేపథ్యంలో ఇంత హడావుడిగా ఎందుకు టోర్నీని రీస్టార్ట్ చేస్తున్నారంటూ బీసీసీఐ మీద విమర్శలు వచ్చాయి. ఒకవేళ మళ్లీ వార్ షురూ అయినా.. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినా పరిస్థితి ఏంటంటూ బోర్డు మీద అనేక మంది మండిపడ్డారు.

## ఒక్క తప్పుతో అంతా నాశనం.. ఇదేం కెప్టెన్సీ గిల్!



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025 నుంచి ఇంటిదారి పట్టింది గుజరాత్ టైటాన్స్. సీజన్ ఆరంభం నుంచి వరుస విజయాలతో దుమ్మురేపిన జీటీ.. లీగ్ దశ చివర్లో పట్టాలు తప్పింది. వరుస మ్యాచుల్లో ఓడి పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని చేజార్చుకుంది. దీంతో ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయినా ఎలిమినేటర్‌లో ఆడక తప్పలేదు. ముంబై ఇండియన్స్‌తో శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ ఫైట్‌లో జీటీ 20 పరుగుల తేడాతో ఓటమిపాలై టోర్నమెంట్ నుంచి వైదొలిగింది. ఆ జట్టు ఓటమికి ఆటగాళ్ల వైఫల్యంతో పాటు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తప్పిదం కూడా ప్రధాన కారణమనే చెప్పాలి. ముఖ్యంగా బౌలింగ్ సమయంలో అతడు తీసుకున్న నిర్ణయాలు జట్టుకు ప్రతికూలంగా మారాయి.

ఇదేం ప్లానింగ్..

ముంబైతో మ్యాచ్‌లో బౌలింగ్ రొటేషన్‌లో గిల్ పూర్తిగా విఫలమయ్యాడు. అందుబాటులో ఉన్న బౌలర్లతో ఎప్పుడు బౌలింగ్ చేయించాలనే విషయంలో అతడు అనేక తప్పులు చేశాడు. ముఖ్యంగా సీజన్ మొత్తం అదరగొడుతూ వచ్చిన ప్రసిద్ధ్ కృష్ణ విషయంలో గిల్ వ్యవహరించిన తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఫుల్ ఫామ్‌లో ఉన్న ప్రసిద్ధ్ ఈ ఐపీఎల్ మొత్తం మిడిల్ ఓవర్లలో బౌలింగ్ చేస్తూ సక్సెస్ అయ్యాడు. వికెట్ల మీద వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. అలాంటోడితో ముంబైతో మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయించాడు గిల్. ఇది పూర్తిగా బెడిసికొట్టింది.

#### టర్నింగ్ పాయింట్..

రోహిత్ శర్మ (81)తో పాటు జానీ బెయిర్‌స్టో (47) ప్రసిద్ధ్ బౌలింగ్‌లో విరుచుకుపడ్డారు. బౌండరీలతో పాటు సిక్సులు బాదుతూ అతడ్ని కోలుకోకుండా చేశారు. వీళ్ల దెబ్బకు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడతను. మొత్తంగా 4 ఓవర్లలో 2 వికెట్లు తీసినా ఏకంగా 53 పరుగులు ఇచ్చుకున్నాడు ప్రసిద్ధ్. మిడిల్ ఓవర్లలో టైట్ లెంగ్త్ వేస్తూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే ఈ యంగ్ పేసర్‌తో ఆరంభంలో అవే విధమైన బంతులు వేయించాడు గిల్. దీంతో రోహిత్-బెయిర్‌స్టో అతడ్ని ఆటాడుకున్నారు. తొలి స్పెల్‌లో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిద్ధ్.. 17వ ఓవర్‌లో రోహిత్, 19వ ఓవర్‌లో నమన్ ధీర్‌ను ఔట్ చేశాడు. దీంతో అతడి ఓవర్లే మ్యాచ్‌ను మలుపు తిప్పాయని, ఆరంభంలో 20 నుంచి 25 పరుగులు అదనంగా ఇచ్చేశాడని నెటిజన్స్ అంటున్నారు.

### తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా

## మరోసారి నిరూపించుకున్నాడు..



**డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్**

**ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడిన గుజరాత్**

**ఉత్కంఠ పోరులో ముంబయి గెలుపు**

**అద్భుతమైన యార్కర్‌తో సుందర్‌ను బోల్తా కొట్టించిన బుమ్రా**

**ఈ వికెట్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన స్టార్ పేసర్**

**ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:** ముల్లాన్‌పూర్ వేదికగా శుక్రవారం జరిగిన ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ)పై ముంబయి ఇండియన్స్ (ఎంఐ) గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ 228 పరుగులు చేసింది. జీటీకి 229 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, కొండంత లక్ష్యఛేదనలో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 రన్స్ మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి 20 పరుగుల తేడాతో గెలిచింది. ఈ పరాజయంతో గుజరాత్ టైటాన్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక, ఈ గెలుపుతో రేపు (ఆదివారం) అహ్మదాబాద్ వేదికగా జరిగే క్వాలిఫయర్-2కి ముంబయి అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో ఎంఐ తలపడనుంది. కాగా, నిన్నటి ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబయి స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన సంగతి తెలిసిందే. అద్భుతమైన యార్కర్‌తో ధాటిగా బ్యాటింగ్ చేస్తున్న వాషింగ్టన్ సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. జీటీ 13.3 ఓవర్లలో 2 వికెట్లకు 151 రన్స్‌తో పటిష్ట స్థితిలో ఉన్న సమయంలో సుందర్(48)ను బుమ్రా పెవిలియన్‌కి పంపి కోలుకోని దెబ్బతీశాడు. సాయి సుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది.

ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమంలో మాట్లాడాడు. "బుమ్రాకు సరైన సమయంలో ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య బౌలింగ్ ఇచ్చాడు. సుదర్శన్ అతని బౌలింగ్ అంతకుముందు బాగా ఆడాడు. అందుకే బుమ్రాకు కాస్త ఆలస్యంగా బంతిని ఇచ్చాడు. ఎప్పుడైతే బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు బౌలింగ్ వేయడానికి వచ్చాడో అప్పుడే నా కుమారుడితో నేను ఒక విషయం చెప్పా. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు" అని డివిలియర్స్ అన్నాడు.

అలాగే సాయి సుదర్శన్ కూడా కీలకమైన సమయంలో ఔట్ కావడం మ్యాచ్‌లో టర్నింగ్ పాయింట్ అని పేర్కొన్నాడు. ఇక, ఈ మ్యాచ్ లో జీటీకి ఏదీ అనుకూలంగా జరగలేదని డివిలియర్స్ తెలిపాడు. వారు ఏకంగా మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారని, కీలకమైన ప్లేయర్ కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా పెవిలియన్ చేరడం కూడా దెబ్బతీసిందని ఆర్‌సీబీ మాజీ ఆటగాడు చెప్పుకొచ్చాడు.

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు

## గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం

## నంది అవార్డులను కూడా ఏపీ పునరుద్ధరించాలి

## నటుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి



**టాకీస్:** ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

## తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక




**టాకీస్:** మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.



# చేసిన సినిమాలు తక్కువే.. క్రేజ్ మాత్రం పీక్స్..

**టాకీస్:** కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోను చూశారు కదా. అందులో కనిపిస్తున్న చిన్నారి ఇప్పుడు తెలుగు హీరో సతీమణి. అచ్చ తెలుగు అమ్మాయి. అయినప్పటికీ హిందీ భాషలోనే సినీరంగప్రవేశం చేసింది. తెలుగు,తమిళం, హిందీ భాషలలో పలు చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా..? ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల. శనివారం శోభిత పుట్టినరోజు. 2016లో 'రామన్ రాఘవ్ 2.0' చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రానికి అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది.శోభితా ధూళిపాళ 2013 సంవత్సరంలో 'మిస్ ఇండియా ఎర్త్' టైటిల్ గెలుచుకుంది. మోడలింగ్ ప్రపంచం నుండి నటనలోకి అడుగుపెట్టిన తొలి నాళ్లల్లో హిందీలోనే ఎక్కువ సినిమాలు చేసింది. వరుసగా నాలుగు హిందీ చిత్రాలలో నటించినప్పటికీ అన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. గూడాచారి, మేజర్ చిత్రాలతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. 2019లో విడుదలైన 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్ ద్వారా ఆమె ప్రేక్షకులలో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్ నటించిన 'ది నైట్ మేనేజర్' చిత్రానికి శోభిత ప్రశంసలు అందుకుంది. శోభిత 2016 నుండి మొత్తం 13 సినిమాలు, 3 సిరీస్‌లలో పనిచేసింది. శోభితా ధూళిపాళ 2024లో 'మంకీ మ్యాన్' చిత్రంతో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. దేవ్ పటేల్ దర్శకత్వం వహించిన 'మంకీ మ్యాన్' చిత్రం నటిగా ప్రశంసలు అందుకుంది. ఇప్పటివరకు కేవలం 13 చిత్రాల్ల నటించింది. ఒక్కో సినిమాకు 70 లక్షల వరకు పారితోషికం తీసుకుంటుంది. అలాగే బ్రాండ్స్ ఎండార్స్మెంట్ కోసం రూ.10 కోట్లు తీసుకుంటుంది. నివేదికల ప్రకారం శోభిత ఆస్తులు రూ.164 కోట్లు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

## రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్



**టాకీస్:** ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ



**టాకీస్:** 'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటుంది.

# సిరితో ఏడడుగులు వేసే టైం ఫిక్స్ చేసిన నారా రోహిత్



**టాకీస్:** ఇటీవల భైరవం సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నారా రోహిత్. ఇందులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్ కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాలో నారా రోహిత్ పర్ఫార్మెన్స్‌పై ప్రశంసల వర్షం కురుస్తుంది. నారా రోహిత్.. హైదరాబాద్ లోని ఏఎంబీ సినిమాస్ లో భైరవం మూవీని తనకు కాబోయే భార్య శిరీష (సిరి)తో కలిసి చూశారు. సినిమా అయ్యాక.. అనేక మంది వచ్చి నారా రోహిత్ ను కలిసి యాక్షన్ అదరగొట్టేశారంటూ ప్రశంసించారు. ఆ సమయంలో రోహిత్ పక్కన ఉన్న సిరి చాలా హ్యాపీగా ఉన్నట్టు కనిపించింది.

నారా రోహిత్, సిరిల నిశ్చితార్థం జరిగి 6 నెలలు కావస్తున్నా.. పెళ్లి విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఎప్పుడో పెళ్లి కావల్సి ఉన్నా రోహిత్ తండ్రి మరణించడంతో వాయిదా పడింది. అయితే ఇప్పుడు నారా రోహిత్ గుడ్ న్యూస్ చెప్పాడు.ఈ ఏడాది అక్టోబర్‌లో సిరితో తన పెళ్లి కాబోతున్నట్టు రోహిత్ అధికారికంగా ప్రకటించాడు. హిందు సంప్రదాయం ప్రకారం తమ వివాహం ఉంటుందని పేర్కొన్నాడు. దీంతో నారా రోహిత్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. కాగా, ఏపీకి చెందిన సిరి.. ఆస్ట్రేలియాలో మాస్టర్స్ పూర్తి చేసి కొంతకాలం పాటు అక్కడ జాబ్ చేసి నటనపై మక్కువతో ఇండియా వచ్చింది.

హైదరాబాద్‌లో మోడలింగ్ చేసిన ఈ ముద్దుగుమ్మ సినిమా ఆడిషన్స్ హాజరై ప్రతినిధి-2 మూవీలో హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యారు. ఆ సినిమాలో నటించిన రోహిత్‌తో ప్రేమలో పడి ఇప్పుడు అతడిని వివాహం చేసుకోబోతుంది. గత ఏడాది అక్టోబర్ 14వ తేదీన హైదరాబాద్ లో ఎంగేజ్మెంట్ జరిగింది. అతిరథ మహారథుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు రోహిత్, సిరి. మళ్లీ అక్టోబర్‌లోనే పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధయ్యారు. మరోవైపు సిరి.. చాలా రోజుల తర్వాత మళ్లీ వెండితెరపై కనిపించబోతుంది. పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించనుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.